# వృత్తి

రచన : శ్రీ డి. జయరాములు.

(గత సంచిక తరువాయి)

నాగులు గాడు తృప్తిగా లేచాడు. జేబులోంచి నాలుగు రూపాయలు తీసాడు. రత్తాలు వైపు చూసాడు. మత్తులో నిద్రించి వుంది. శ్మశానంలోని శవం పరుండ బెట్టినలా 'ఈ ముదనష్టపు ముండకు నాల్గురూపాయలే యివ్వడం? ఎప్పటిలా అర్థ యిస్తే సరిపోదూ!' అనుకున్నాడు.

'అబ్బోయ్! మళ్ళీసారి తన్ని నమ్మదనుకున్నాడు నాల్గురూపాయలు రత్తాలు జాకెట్లో కుక్కాడు. వాడి మనస్సు 'అయ్యోపాపం! అని మొత్తుకుంది. ముందుకు నడవ బోయాడు. రత్తాలు పక్కన పర్సు పడివున్నట్లు గుర్తించాడు. వెఱ్ఱి ఆశ పుట్టింది, అందుకున్నాడు. చైన్ లాగాడు.

ఆ చీకట్లో కూడా పదిహేడు రూపాయలందులో ఉన్నట్లు గుర్తించాడు.

ప్యాంటు జేబులో పెట్టబోయాడు. అభిమానం అడ్డొచ్చింది. రత్తాలు ఆ పరిస్థితిలో తన్ని చూస్తే జరిగే అవమానం గుర్తుకువచ్చింది. 'ఛీ! వొళ్ళమ్ముకుని సంపాదించిన డబ్బు నాకెందుకు?' తన పాడుబుద్ధిని తిట్టుకున్నాడు.

పర్సును రత్తాలు ప్రక్కన పడవేసాడు.

రెండడుగులు వేసాడు. తన వృత్తి గుర్తుకు వచ్చింది (తనొక జేబు దొంగ) అవసరం గుర్తుకువచ్చింది.

రత్తాలుకు యివ్వాళ తనిస్తున్న నాల్గురూపాయలు గుర్తుకొచ్చాయ్. అంతే! క్రింద పడవేసిన పర్సును అందుకుని వడివడిగా చీకట్లోంచి వెలుతురువైపు నడుస్తున్నాడు నాగులుగాడు.

మరో రెండు కళ్ళు తన్ని గమనిస్తున్నాయిని మరో రెండు నిముషాల్లో తను ఒక ఎజ్ఞటోసీ చేతిలో చిక్కుకుంటన్ననని గాని పాపం! నాగులుగాడికి తెలీదు.


## కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం 1938.

విడి ప్రతి ... 50 పైసలు

సంవత్సర చందా ... రూ. 9-00.

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారలుగా చేరండి.

అన్ని హిగ్గిన్ బాథమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.

కథాంజలి

నెం. 10, మురుగేశ మొదలి వీధి,

మదరాసు - 600 001.



Regd No.: 6233




Phone : 21852